# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

ఆదివారం 26 నవంబర్ 2023 | NIRMAL | పేజీలు : 8
SUNDAY, NOVEMBER 26, 2023 | | PAGES




ఖానాపూర్‌లో సీఎం కేసీఆర్ బహిరంగ సభ స్థలంలో ఏర్పాటు చేసిన టెంట్లు, కుర్చీలు

# ఖానాపూర్‌కు ప్రగతి ప్రదాత

- నేడు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ
- సిద్ధమైన హెలీప్యాడ్.. ఏర్పాట్లు పూర్తి
- పర్యవేక్షించిన అభ్యర్థి జాన్సన్ నాయక్, ఎమ్మెల్సీ విఠల్, సీనియర్ నాయకుడు రవీందర్‌రావు
- భారీ జన సమీకరణకు సన్నాహాలు

**ఎన్నికల ప్రచారంలో** భాగంగా ఆదివారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గానికి ప్రగతి ప్రదాత, సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే హెలిప్యాడ్ సిద్ధం చేయగా, సభా వేదికను శరవేగంగా నిర్మిస్తు న్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ముఖ్యమంత్రి చేరుకోనుండగా, భారీగా జనాన్ని సమీకరించి సభను విజయవంతం చేసే పనిలో నిమగ్నమయ్యారు. శనివారం బీఆర్‌ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్, ఎమ్మెల్సీ దండె విఠల్, సీనియర్ నాయకుడు రవీందర్‌రావు ఏర్పాట్లను పరిశీలించారు. *- నిర్మల్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ)*

..2లో

# 3 గంటల కరెంటొద్దు.. 10 హెచ్‌పీ మోటర్లొద్దు..

.. మధ్యపేజీలో





**కర్షకులపై కక్ష గట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

- మళ్లీ గోస పడడానికి సిద్ధంగా లేమని రైతుల మండిపాటు
- హస్తం గుర్తుకు అవకాశమిస్తే షాక్ తగలడం ఖాయమని వెల్లడి

**'ఎద్దు, ఎవుసం తెల్వనోడు** మాట్లాడితే గిట్లనే ఉంటది. తలుండదు, తోకుండదు.. అరికి ఎన్ని నీళ్లు అవసరమో తెలుసా.. వాణిజ్య తోటలకు, కూరగాయలు పండించడానికి ఎన్ని నీళ్లు కావాలో చెప్పగలరా.. అందరూ అగ్రనేతలే కదా.. ఇందులో ఎవుసం జేసినోడు ఒక్కడంటే ఒక్కడు లేరు. వాళ్లు వీళ్లు చెబితే మైకుల ముందు మొత్తుకోవడం తప్ప.. లెక్కలతో సహా చెప్పగలరా.. గదే కేసీఆర్ అయితే.. ముందు చూపుతో అంచనా ఏసి రైతన్నకు మేలు జేసే ఆలోచన జేస్తడు. ఆయన ఆలోచన నుంచి పుట్టిందే 24 గంటల నిరంతర ఉచిత కరెంటు. దిగ్విజయంగా అమలు చేయడంతో రైతు రాజయ్యాడు. గిప్పుడేమో కాంగ్రెసోళ్లు సాగుకు మూడు గంటల కరెంటు సాలని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకొని నీరందించాలని చెబుతున్నరు. ఎవడైనా ఆలోచన ఉన్నోడు గీ మాటంటడా.. అందుకే కాంగ్రెసోళ్లు అవకాశం కోసం చూస్తున్నరు. వాళ్లు అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు.. మళ్లీ బీఆర్‌ఎస్సే హ్యాట్రిక్ సాధిస్తది.' అని రైతులు ముక్తకంఠంతో నినదిస్తున్నరు. గాలి మాటలకు ఆగం కామని, ఆలోచించి ఓటు సద్వినియోగం చేసుకుంటామని తెలుపుతున్నారు. *- నిర్మల్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ)*

## మూడు గంటల కరెంటుతో ముప్పే..



**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు** రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని చెప్పడం విడ్డూరంగా ఉంది. 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోమం టున్నడు. దానికి రూ.లక్షకు పైగా ఖర్చయితయ్. పైసలు కాంగ్రెసోళ్లు ఇస్తరా? ఇప్పుడున్న పైప్‌లైన్ మొత్తం మార్చుకోవాల్సి వస్తది. వారు ఇచ్చే మూడు గంటల కరెంటుకు ఒకేసారి 10 మంది రైతులు మోటర్లు ఆన్ చేస్తే ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు కాలిపోయే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న 24 గంటల కరెంటుతోనే రైతులు 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లు పెట్టుకొని పంటలకు నీళ్లు పారించుకుంటున్నరు. కాంగ్రెసోళ్లకు అవకాశం ఇస్తే.. మళ్లీ పరిస్థితి మొదటికొచ్చి రాత్రింబవళ్లు కరెంటు కోసం పడిగాపులు కాయాల్సి వస్తది. ఈ కాంగ్రెసోళ్లకు వ్యవసాయం తెల్వదు, రైతుల బాధలు తెల్వయ్. అందుకే రైతు కష్టం తెలిసిన సీఎం కేసీఆర్ సారుకే నా మద్దతు.

*- రంగినేని భగవంత్‌రావు, రైతు, నిర్మల్*

# ధరణి ఎత్తేస్తే విధ్వంసమే..

.. మధ్యపేజీలో

**పాత పద్ధతొస్తే పల్లెల్లో నిత్యం భూ తగాదాలే..**

- కాంగ్రెసోళ్ల భూమాత పోర్టల్ సంపాదించుకోవడానికేనా..
- సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణే బాగుందంటున్న రైతులు

**కాంగ్రెసోళ్లు ధరణి పోర్టల్** స్థానంలో భూమాతను తీసుకొస్తమంటున్నరు. అదే జరిగితే.. వ్యవసాయం, రైతన్న బతుకులు ధ్వంసమవుతాయి. డిజిటల్ వ్యవస్థ రద్దవుతుంది కాబట్టి సర్కారు వద్ద భూములు, రైతులు, పంట విస్తీర్ణం, దిగుబడి వంటి వివరాలు ఉండవు. ఫలితంగా ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనే లెక్క తేలదు. చివరకు పంటను అమ్ముకోవాలంటే దళారుల చుట్టూ తిరగాల్సి వస్తది. అష్టకష్టాలు పడి పండించిన పంటలను మద్దతు ధరకు కాకుండా దళారులు ఎంతిస్తే అంత తీసుకోవాల్సి వస్తది. ఏ సమాచారం లేదన్న సాకుతో రైతుబంధు, రైతుబీమా అన్ని నిలిచిపోయే చాన్స్ ఉంది. ఇంకా, ఎరువులు, విత్తనాలు కూడా సకాలంలో సరఫరా కాకపోవడంతో అన్నదాతలు అవస్థలు పడాల్సి వస్తుంది. మళ్లీ క్యూలైన్లు, జాగారాలు, టిఫిన్లు పట్టుకెళ్లి దుకాణాల వద్దనే పాత పద్ధతిలో ఉండాల్సిన దుస్థితి నెలకొనే పరిస్థితి ఉంది. గెట్టు పంచాయితీలు, భూ తగాదాలు అని ఠాణాలు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తది. *- నిర్మల్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ)*

## ఆ దళారుల రాజ్యం మాకొద్దు..



దస్తురాబాద్, నవంబర్ 25 : కాంగ్రెస్ పాలనలో రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించకపోవడంతో చాలా అవస్థలు పడ్డాం. పటేల్, పట్వారీ వ్యవస్థతో ఏండ్ల తరబడి భూములు రిజిస్ట్రేషన్లు కాక భయంతో బతికాం. భూ సమస్యలకు సంబంధించి ఆఫీసులకు వెళ్తే దళారుల రాజ్యం నడుస్తుండే. వారు ఎలా చెబితే అధికారులు అలా వినేవారు. డబ్బులు ఇవ్వందే పని అయ్యేది కాదు. దీనంతటిని ఆధునీకరిస్తూ సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చారు. అరచేతిలో సెల్ పెట్టుకొని మన భూమి ఎలా ఉందో చూసుకునే వెసులుబాటు కల్పించారు. అటువంటి ధరణిని కాంగ్రెసోళ్లు రద్దు చేసి భూమాత పోర్టల్‌ను తీసుకొస్తామని అంటున్నారు. మళ్లీ దోచుకోవడానికి మార్పులు చేస్తున్నారు. కాంగ్రెసోళ్లు గెలిచేది లేదు.. సచ్చేది లేదు.

*- రవీందర్‌చారి, భూత్కుర్, దస్తురాబాద్*

# 'రైతుబంధు'కు లైన్ క్లియర్

**అనుమతిచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం**

- మంగళవారం నుంచి రైతుల ఖాతాల్లో జమ
- కాంగ్రెస్ కుట్రలు పటాపంచలు
- బీఆర్‌ఎస్ పార్టీకి జై కొడుతున్న రైతన్నలు
- 11 విడుతల్లో అందిన సాయం రూ.8,349 కోట్లు
- ఆరు లక్షల పైచిలుకు మందికి చేకూరనున్న లబ్ధి

పడకొండు విడుతల్లో రైతుబంధు సాయం..

| | వానాకాలం(రూ.కోట్లు) | యాసంగి(రూ.కోట్లు) |
|---|---|---|
| మంచిర్యాల | 920 | 709.65 |
| నిర్మల్ | 1,226.16 | 954.14 |
| ఆసిఫాబాద్ | 983.76 | 804.48 |
| ఆదిలాబాద్ | 1,466.22 | 1,284.62 |
| మొత్తం | 4,596.14 | 3,752.89 |



**రైతుబంధును ఆపాలని** కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రలు పటాపంచలయ్యాయి. పెట్టుబడి సాయాన్ని యథాతథంగా అమలు చేయడానికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఈనెల 29, 30 తేదీల్లో పంపిణీ చేయద్దని ఆంక్షలు విధించింది. ఆదివారం, సోమవారం ప్రభుత్వ సెలవులు ఉన్నందున మంగళవారం నుంచి డబ్బులు రైతుల ఖాతాల్లో పడనున్నాయి. తొలిరోజు ఎకరం లోపు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం పడనుంది. ఎన్నికల సంఘంతో కొట్లాడి పెట్టుబడి సాయం అందేలా చూసిన బీఆర్‌ఎస్‌కు జై కొడుతున్నారు. ఇప్పటి వరకు 11 విడుతలుగా 6.23 లక్షల మంది రైతులకు రూ.8.349.03 కోట్ల రైతుబంధు సాయం అందింది. ఈ దఫా రానున్న 12వ విడుతలో ఉమ్మడి జిల్లాలో 6 లక్షల పైచిలుకు మందికి లబ్ధి చేకూరనుంది. *- మంచిర్యాల, నవంబర్ 25(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*